ఆంధ్రజ్యోతి

# మార్చి 6,7 తేదీల్లో పెప్‌స్కాన్-2015




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ప్రీ ఇంజనీర్డ్ స్ట్రక్చర్స్ సొసైటీ ఛైర్మన్ సూర్యప్రకాష్, పక్కన ప్రసాద్, ధర్మతేజ

**విజయవాడ సిటీ:** ప్రీ ఇంజనీర్డ్ స్ట్రక్చర్స్ సొసైటీ ఆధ్వర్యంలో మార్చి 6, 7 తేదీల్లో పెప్‌స్కాన్-2015 నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ ఛైర్మన్ సూర్యప్రకాష్ తెలిపారు. శుక్రవారం బందరు రోడ్డులోని గేట్‌వే హోటల్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సంస్థ హైదరాబాద్‌లో 2013లో ప్రారంభించి భవన నిర్మాణ రంగానికి సంబంధించి అన్ని విభాగాల ప్రముఖులతో అవగాహనా సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నవ్యాంధ్ర ప్రదేశ్‌లో ప్రప్రథమంగా గుంటూరు జిల్లా వడ్లమూడిలోని కె.ఎల్.యూనివర్సిటీలో ఈ పెప్‌స్కాన్-2015 నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగపూర్, జపాన్ ఇంజనీర్లతో పాటు చెన్నై, హైదరాబాద్, విజయవాడ తదితర ప్రాంతాలకు చెందిన వారు కూడా పాల్గొంటారన్నారు.

ప్రస్తుతం నిర్వహించే కార్యక్రమంలో రాజధాని నేపథ్యంలో భారీ నిర్మాణాలు తక్కువ ఖర్చుతో తక్కువ సమయంలో నిర్మించే పద్ధతులను తెలియచేస్తారని తెలిపారు. జపాన్, సింగపూర్ ఇక్కడ రాజధాని నిర్మాణాలు చేపట్టినా స్థానిక ఇంజనీర్లు తదితరుల సహకారం కూడా అవసరమైనందున ఇరువురిని కలిపేందుకు ఈ సదస్సు దోహదపడుతుందన్నారు. దీనికి ప్రధాన సహకారం కెఎల్ యూనివర్సిటీ అందిస్తుందన్నారు. అత్యాధునిక సాంకేతిక, వివిధ పద్ధతులతో చేపట్టిన నిర్మాణాలను ఈ సందర్భంగా వివరిస్తారన్నారు. ఈ సమావేశంలో కార్యక్రమ నిర్వాహణ కమిటీ ప్రతినిధులు సి.ఎ.ప్రసాద్, బి.ధర్మతేజ, ఎ.శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.